# నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్

## అకాడమిక్ విభాగము

## తెలుగు (205)

## TELUGU (205)

## ట్యూటర్ మార్క్డ్ అసైన్‌మెంట్స్

## Tutor Marked Assignment

మార్కులు: 20

**సూచన :-**

1. మీకివ్వబడిన Self Learning Material నుండి ఒక్క TMA ను 20 మార్కులకు ఇవ్వనైనది. ఈ అసైన్ మెంట్ (నియోజనం)లోని ప్రశ్నలు మీ వినియోగసామర్థ్యం (Application) మరియు నైపుణ్యం (Skills) పై ఆధారపడియున్నది.
2. ఇవ్వబడిన సూచనలననుసరించి TMA ను పూర్తిచేయాలి.

**I. లఘు ప్రశ్నలు (Short Questions) సూచనః**

- ఈ విభాగంలో 1, 2 మరియు 3 మూడు ప్రశ్నలకు లఘు సమాధానాలు వ్రాయవలసి ఉంటుంది.
- ప్రతి ప్రశ్నలో 2 ప్రశ్నలు ఇవ్వబడినాయి. ప్రతి ప్రశ్న నుండి ఒక్కటి ఎంపిక చేసుకుని అంటే 6 ప్రశ్నల నుంచి 3 ప్రశ్నలకు సమాధానాలు రాయాలి.
- ప్రశ్నకు 2 మార్కులు మొత్తం మార్కులు – 1Q - 2, 2Q - 2, 3Q - 2 } 6 మార్కులు
- అభ్యాసకులు సమాధానాన్ని 40 – 60 - పదాలలో రాయాలి.

Q1.

(a) శాస్త్రవేత్త సత్యాలు కాదగిన విశ్వాసాల సత్యాన్నే అన్వేషిస్తాడు. శాస్త్ర పరిశోదనకు అన్వేషనాపద్ధతి ఆధారం..... ఎలా అవుతుందో వివరించండి. (6. శాస్త్ర దృష్టి)

(లేక)

(b) బాపూజీ పద్య పాఠం లో గుర్రం జాషువా గాంధీజీ మహనీయుడని ఎలా చెప్పాడో తెలపండి. (11.బాపూజీ)

Q2.

(a) 'దేశమును ప్రేమించుమన్నా' అనే దేశభక్తి గేయ భావాన్ని గురజాడ ఔన్నత్యాన్ని తెలపండి.

(3. దేశభక్తి)

(లేక)

(b) 'శివతాండవం' గేయ పాఠం లోని మూడు అలంకార వాక్యాలను గుర్తించి; ఆ అలంకారాల గూర్చి రాయండి. (14. శివతాండవం)

Q3.

(a) 'ఎన్నికల భాగోతం' ఏకాంకిక ద్వారా మనం ఏమి గ్రహిస్తామో విశ్లేషించండి. ఈ నాటికలో పాత్ర పేర్లు వివరించండి.

(23. ఎన్నికల భాగోతం)

(లేక)

(b) మాధురికి భాషా దోషాలు లేకుండా రాయాలని ఉంది. బాగా రాయడం అలవాటు చేసుకోవాలంటే మాధురి ఏం చేయాలో మీ మాటల్లో రాయండి. (2. రాయడం నేర్చుకుందాం)

**II. దీర్ఘ ప్రశ్నలు: (Long Questions)**

- ఈ విభాగంలో 4, 5 రెండు దీర్ఘ ప్రశ్నలు ఇవ్వబడినాయి.
- ప్రతి ప్రశ్నకు రెండు ప్రశ్నలు ఇవ్వబడినాయి. వాటి నుంచి ఒక్కటి ఎంపిక చేసుకుని మొత్తం రెండు ప్రశ్నలకు సమాధానము రాయాలి.
- ప్రశ్నకు 4 మార్కుల చొప్పున రెండు ప్రశ్నలకు 4 + 4 = 8 మార్కులు
- అభ్యాసకులు 100 - 150 పదాలలో జవాబు రాయాలి.

Q4.

(a) 'తెలుగు భాషా గొప్పతనాన్ని తెలియచేస్తూ, అభివృద్ధి పరచుకోవడానికి చేయవలసిన పనులను , మీ స్నేహితునికి లేఖ వ్రాయండి. (20. స్వభాషి)

(లేక)

(b) దుర్గాభాయి శక్తి సామర్ధ్యాలు అనంతం. ఆమె ఆదర్శ మహిళ అని ఎట్లు చెప్పగలవో మీ మాటల్లో రాయండి. (13. దుర్గా బాయి దేశ్‌ముఖ్)

Q5.

(a) బారిష్టరు పార్వతీశం (ఉపవాచకం) రచయిత గూర్చి తెలియచేస్తూ, రచనా నేపథ్యాన్ని వివరించండి. ఈ నవల చదవడం వల్ల ఏమి గ్రహిస్తామో తెలియచేయండి.

(26. బారిష్టరు పార్వతీశం)

(లేక)

(b) బారిష్టరు పార్వతీశం వారి నాన్న గారికి వ్రాసిన ఉత్తరం లోని అంశాలను తెలియజేస్తూ, మీ అభిప్రాయాన్ని తెలపండి. (26. బారిష్టరు పార్వతీశం)

**III. ప్రాజెక్టుపని:**

- ఇవ్వబడిన రెండు ప్రాజెక్టుల్లో ఒక్కదాన్ని ఎంపిక చేసుకుని పూర్తిచేయండి.
- ఈ ప్రాజెక్టుకు 6 మార్కులు. అభ్యాసకులు 500 పదాల్లో సమాధానం రాయాలి.

Q6. ఈ క్రింది అంశాలను అధునాతనంగా వివరించండి.

కంప్యూటర్

మొబైల్

ట్విట్టర్

ఫేస్ బుక్

ఈమెయిల్

గూగుల్

(లేక)

మీ పాఠాల ఆధారంగా ప్రశస్తి పొందిన 5 గురు కవులు/కవయిత్రుల పరిచయం చేయండి. వారి సాహిత్యం లో మీకు నచ్చిన అంశాలను ఉదహరించండి. రేపటి తరాలు ఆ అంశాల ఆధారంగా ఏం నేర్చుకోవచ్చో తెలపండి.